


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 3 సెప్టెంబర్ 2025

పేజీలు 8




# కనువిందుగా జనసేన అధినేత పుట్టినరోజు వేడుకలు






**-ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకల్లో బైకులతో నేతల భారీ ర్యాలీ**

**-పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించిన గిరిజన మహిళలు**

**-రైతుల పక్షపాతి అని రైతన్నల హర్షం**

**-రక్తదానంలో జనసైనికుల జోరు**

**-రక్తదాతలుగా జనసేన సైనికులు**

**చిట్వేలు,మేజర్ న్యూస్:**
కన్నుమూస్తే జనసేన కన్ను తెరిస్తే జన సైనితకులం అంటూ జనసేన నాయకులు యువ్వెత్తున వారి అభిమానం చాటుకునేందుకు జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం, చిట్వేలి ఆర్కే కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసైనికులు కూటమి నాయకుల్లో జోష్ నింపింది. ముందుగా జన సైనికులతో కలిసి శ్రీరాముల తాత మూల రోడ్డు నుండి భారీ బైక్ ర్యాలీతో నేతలు బైకులపై వెనకాల సైనికులతో జోష్ తెప్పించేలా ర్యాలీ జరిగింది. కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపనంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రక్తదాన శిబిరం వద్దకు చేరుకొని రక్తదానం చేస్తున్న జనసైనికులను అభిమానులను అభినందించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంచేసి పూలమాలలువేసి నివాళులర్పించారు.ముందుగా సభా ప్రాంగణం పై ఆసీనులైన నేతలు పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. యానాది కాలనీ ల గిరిజన మహిళలకు 40 మందికి చీరలను అందించారు. కౌలు రైతులకు పంట నష్టపోయిన వారిని గుర్తించి ఐదు మండలాల నుంచి వచ్చిన రైతులకు ప్రోత్సాహం నగదు అందజేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన వారిని గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులకు మిగతా 2లో



## నాటు సారా రహిత జిల్లాగా అన్నమయ్య జిల్లా ఏక గ్రీవంగా ఆమోదం

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నాటుసారావల్ల కలిగే దుష్ప్రభావాలను సంపూర్ణ అవగాహన కల్పించి అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో కలిసి అన్నమయ్య జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈకార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సూపర్డెంట్ జి. మధుసూదన్, ఏఈఎస్ జోగేంద్ర, ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఎ పిడి సత్యనారాయణ, ఎల్డీఎం ఆంజనేయులు, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ దాసరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా స్థాయి కమిటీతో పాటు 71 గ్రామ స్థాయి కమిటీలు, 19 మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను, తయారీ, రవాణా, అమ్మకం చేయుట వలన కలిగే చట్ట పరమైన శిక్షలు, వాటి పర్యవసానాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. జిల్లా యందు నాటు సారాయి తీవ్రతను బట్టి ఎ కేటగిరి క్రింద 6 గ్రామాలు, బి కేటగిరీ కింద 32 గ్రామాలు, సి కేటగిరీ కింద 33 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు మిగతా 2లో

## అసైన్మెంట్ భూములుపై .. బడా బాబుల కన్ను...


**-బోగస్ రిజిస్ట్రేషన్‌లతో 20 ఎకరాలు భూమిని విక్రయించే యోచనలో..**

**-భూ కబ్జాదారులు పన్నాగం కొనసాగుతున్న పర్వం...**

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో అసైన్మెంట్ కమిటీకి సిద్ధం చేసిన 11 మంది లబ్ధిదారులకు సంబంధించిన భూములను. అదే గ్రామానికి చెందిన వ్యక్తులు ఓబులవారి పల్లి మండలం పెద్దవరంపాడు రెవెన్యూ పాలెం సర్వేనెంబర్ 2758 లోబోగస్ ఆన్లైన్లో చేయించుకుని 2758/2 మరియు 7 ,8 ,9 ,10 లెటర్లుగా సబ్ డివిజన్ చేయించుకుని రిజిస్ట్రేషన్ శాఖ మాయాజాలంతో ప్రభుత్వ భూమిని పట్టా భూములుగా మార్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఘనత అధికారులకు దక్కింది నేపథ్యంలో అర్హత కలిగిన 11 మంది లబ్ధిదారులు



కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు పలుమార్లు ఈ భూ అక్రమ దారులు యంత్రాలతో పనులు చేయించి చదును చేయించేందుకు ప్రయత్నించినప్పుడు ప్రతిసారి రెవెన్యూ అధికారులు భూలబ్ధిదారులు ఆటంకం చేయడంతో వెనుతిరిగి వెళ్లేవారు మిగతా 2లో



## వాటర్ షెడ్ పనులను వేగవంతం చేయండి

### - ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం ఆదేశం

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** మండలంలో వాటర్ షెడ్ పనులను వేగవంతం చేయాలని వాటర్ షెడ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరత్నం పేర్కొన్నారు.మంగళవారం వాటర్ షెడ్ ఎపిడి లక్ష్మినరసయ్యతో కలిసి పెద్దమండ్యం కలిచెర్ల ప్రాజెక్టులో వాటర్ షెడ్ పనులను తనిఖీ చేశారు.సి.గొల్లపల్లి,గుర్రంవాండ్లపల్లి మైక్రో వాటర్షెడ్ల యందు జరుగుచున్న పనులను పరిశీలించారు.పనులను మరింత వేగంగా జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.వాటర్ షెడ్ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలన్నారు.ఇందుకు తగినన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ ఛైర్మెన్ శివయ్య,చంద్రారెడ్డి,రఘురామిరెడ్డి,నాగార్జున,పీఓ రవీంద్రుడు మరియు వాటర్షెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో టైల్స్ షాపు యజమాని ఆత్మహత్యయత్నం



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్** రాజంపేట పట్టణంలోని మన్నూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైష్ణవి టైల్స్ షాపు యజమాని దామోదర్ రెడ్డి మంగళవారం ఉదయం మొబైల్ లో వీడియో రికార్డింగ్ చేస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. సమాచారం అందుకున్న స్నేహితులు హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి బాధితుడిని తరలించారు. దామోదర్ రెడ్డిని పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యంకోసం తిరుపతికి తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## నాటు సారా రహిత జిల్లాగా అన్నమయ్య జిల్లా ఏక గ్రీవంగా ఆమోదం



**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహించి ప్రజా ప్రతినిధులను, గ్రామ పెద్దలను, ప్రభుత్వ అధికారులను, మరియు ప్రజలు పెద్ద యెత్తున పాల్గొనేటట్లు చేసి, ఆయా గ్రామ ప్రజలకు నాటు సారాయి సేవించడం వలన కలుగు దుష్ఫలితాలను, తయారీ, రవాణా, అమ్మకం చేయుట వలన కలిగే చట్ట పరమైన శిక్షలు, వాటి పర్యవసానాల గురించి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. అలాగే కరపత్రాలు, గోడ పత్రాలు, కళాజాత బృందాల ద్వారా మరియు హోర్డింగ్స్ ద్వారా నాటు సారా వలన కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.

## అసైన్మెంట్ భూములుపై .. బడా బాబుల కన్ను

**(మొదటి పేజీ తరువాయి)**ఈ భూములు పై కోర్టులో ఉండడంతో వారు సాహసం చేయలేక మాకు రిజిస్ట్రేషన్ ఉన్నాయంటూ కూటమి ప్రభుత్వంలో బడా బాబులను ఆశ్రయించి మా భూములు కొనుక్కోండి అంటూ మాట కలుపుతున్నడంతో ఆ నోట ఈ నోట పడి అవి లబ్ధిదారులకు తెలియడంతో సంబంధిత జిల్లా అధికారులను కలిసి మా భూములు మాకు అందేలా పోరాడుతామని 11 మంది లబ్ధిదారులు ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు



అదేవిధంగా దొంగ ఆన్లైన్లో చేయించుకుని దొంగ రిజిస్ట్రేషన్లు చేసి పేదల భూములను పె పెద్దలకు విక్రయించేలా రాయబారాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా జిల్లా ఉన్నత అధికారులు ఈ భూములు పై విచారణ చేపట్టి అర్హత కలిగిన లబ్ధిదారులకు భూ పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## జనసేనాని బర్తడే సందర్భంగా అభయక్షేత్రానికి 25 వేలు విరాళం

### -దివ్యాంగులకి అండగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో దివ్యాంగులతో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కేక్ కట్ చేశారు. జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రేణిగుంటలోని అభయక్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలో పాలుపంచుకున్నారు. అనంతరం దివ్యాంగులను శాలువా కప్పి, పూలదండలతో సత్కరించి వారి పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు.అలాగే దివ్యాంగులకు ప్రత్యేకమైన విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు.సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని తెలియజేస్తూ అరవ శ్రీధర్ అభయక్షేత్రం లోని వారికీ హాస్పిటల్ ఖర్చులకు స్వంత నిధుల నుంచి 25వేలు విరాళాన్ని అందించారు. అలాగే అక్కడి యాజమాన్యంతో సంస్థ అవసరాలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం తరఫున వీలైనంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.దివ్యాంగులు సమాజంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు అని వారికి అండగా నిలవడం మన అందరి బాధ్యత అంటూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన ప్రజాసేవా పంథాకు అనుగుణంగా నడుచుకుంటున్నాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## ఇడుపులపాయలో వై.ఎస్.షర్మిలను కలిసిన సింగం రామకృష్ణా రెడ్డి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలమ్మను మంగళవారం కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాటు వద్ద తన తండ్రికి నివాళులర్పించేందుకు షర్మిల విచ్చేశారు.ఇదే కార్యక్రమానికి మదనపల్లె నుండి సింగం రామకృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.యస్ రాజశేఖర్ రెడ్డితో తనకు ఉన్న పరిచయాలను షర్మిలమ్మకు వివరించినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని,ముఖ్యంగా అనేక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి అపర భగీరథుడుగా కీర్తి గడించారని కొనియాడారు.భౌతికంగా వైయస్సార్ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన అభివృద్ధి,సంక్షేమం ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ఇద్దరూ కాసేపు చర్చించుకున్నారు.సింగం రామకృష్ణారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు షర్మిలమ్మను కలిశారు.

## కనువిందుగా జనసేన అధినేత పుట్టినరోజు వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**నగదు బహుమతులు అందజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి సభాధ్యక్షులుగా ముక్కారూపానంద రెడ్డి, సభ అధ్యక్షత వహించికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిజమైన ప్రజానాయకుడని ఆయనలో క్రమశిక్షణ సమాజం పట్ల బాధ్యత ప్రతి ఒక్కరిని సమానంగా చూడగల గుణం కొత్త తరానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఆయన కృషి ఆయన దృష్టి రైల్వే కోడూరు పై పెట్టడం వలనే జనసేన పార్టీ ఇక్కడ గెలిచిందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. చిట్వేలి మండలంలో ఆపదలో ఉన్న వారికి రక్త దాతలు ముందుకు రావడం ప్రాణదాతలుగా నిలవడం అటువంటి వారిని చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఎమ్మెల్యే ఆశ భావం వ్యక్తం చేశారు. ముక్కారూపానంద రెడ్డి, మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజల అభిమానం గుండెల్లో నింపిన యువతకు గుండె నిండా ధైర్యం అందించిన ఘనుడు ఘనత పవన్ కళ్యాణ్ ,కి దక్కుతుందన్నారు. అటువంటి వ్యక్తి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం మాకెంతో గర్వకారణం అని ఆయన వెల్లడించారు.

### ప్రత్యేక ఆకర్షణగా బైక్ ర్యాలీలో నిలిచిన రాజు కుంట సర్పంచ్ టిడిపి యువ నాయకుడు గుత్తి నరసింహ

జన సైనికుల్లో యువతలో బైక్ ర్యాలీలో తనదైన శైలిలో యువతను ఆనందభరితంలో ముంచిన యువ నాయకుడి గురించి మండలంలో పెద్ద చర్చ జరుగుతుంది. యువకుడు ప్రజలు మెచ్చిన సేవకుడి ఆలోచనలు మనసులో పెట్టుకొని నడుస్తున్న గుత్తి నరసింహను సభ వేదికపై నాయకులందరూ సెలవాలు కప్పి సత్కరించారు ఆయనతోపాటు అదే గ్రామపంచాయతీ ఎంపీటీసీ నానబాల నాగార్జున , నుకూడా సత్కరించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వరలక్ష్మి, జోగినేని మనీ, సర్పంచ్ సంయుక్త, మాజీ ఎంపీటీసీ శివ కుమార్ రాజు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మాట్లాడుతూ జబర్దస్త్ సద్దాం, సేవలు మరువలేమన్నారు. నాగేంద్ర, ఆయన మిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అందరూ అభినందించారు. చిట్వేలి లో వారం రోజుల నుండి కమిటీలుగా ఏర్పడి కష్టపడి విజయవంతం కావడానికి సహకరించిన మాదాసు నరసింహ, పెద్దం గారి సాయి, కొనిశెట్టి చక్రి, కావేరి అవినాష్, మద్దూరి మన్మథ, కంచర్ల సుధీర్ కుమార్ రెడ్డి, పవన్ రాజు, ఆనందలతేజ, పగడాల శివకుమార్, మాదినేని రాజా, మురళీమోహన్ కృష్ణ, తిమ్మాయపాలెం సుభాష్ చంద్రబోస్, ఈ సందర్భంగా అందరినీ అభినందించడంతోపాటు వారిని సత్కరించారు. భారీగా వచ్చిన జనసైనికులకు మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశారు. భారీ కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను జరుపుకున్నారు. రక్తదాన శిబిరంలో దగ్గరుండి రక్తదాతలకు అన్ని సౌకర్యాలు చూసిన దొడ్ల వాగు డాక్టర్ వేణుగోపాల్, సామాజిక కార్యకర్త ఇంతియాజ్ అహ్మద్ ను సమావేశంలో ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని నేతల కొనియాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గట్టి ఏర్పాట్లు వారి సిబ్బందితో కలిసి రైల్వే కోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జి నవీన్, పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల సహకారం అభినందనీయమని నేతలు పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ ఐదు మండలాల జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనలో సుగవాసి ప్రసాద్ బాబు




**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సంబేపల్లి మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం ముదినేని వడ్డెపల్లె గ్రామంలోని వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు. కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులు ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు . పూజలు నిర్వహించి విగ్రహ వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు ఎంతో పవిత్రతతో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం అభినం దనీయ మన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు ఘనస్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెక్కభజనలు కోలాటాల నడుమ వినాయకుని గ్రామంలో ఊరేగించి నిమజ్జన చేశారు.

# కుక్కలదొడ్డి రైతులకు విద్యుత్ ,రోడ్ల సమస్యల పరిష్కారం కోసం హామీ



### టిడిపి ఇంచార్జీ ,కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం కుక్కలదొడ్డి గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలపై స్పందించిన టిడిపి ఇంచార్జీ , కుడా చైర్మన్ విద్యుత్ వసతి, రోడ్ల అభివృద్ధి చర్యలు త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు.కుక్కలదొడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తామని విద్యుత్, రోడ్ల పనుల శాంక్షన్ కు పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో ఎస్టిమేషన్ చర్యలు ముక్కా రూపానంద రెడ్డి ప్రారంభించారు. రైతుల సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ కుక్కలదొడ్డి విద్యుత్, రోడ్ల సమస్యల పరిష్కారానికి పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ఎస్టిమేషన్ ముక్కా రూపానంద రెడ్డి వేయించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు హార తులిచ్చి, పూలమాలలతో శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులు రైల్వే ట్రాక్ అవతల కరెంటు వసతి సరిగా లేక సాగు చేయలేని చాలా పరిస్థితులను ఎదుర్కొంటున్నామని తెలుపుతూ తమ సమస్యలను ముక్కా రూపానంద రెడ్డికి వినిపించారు. రైతుల సమస్యను గమనించిన రూపానంద రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన విద్యుత్ వసతిని త్వరితగతిన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకునేలా చర్యలు తీసుకుంటా నని ఆయన వారికి భరోసా ఇచ్చారు.అదేవిధంగా ఆ ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని రోడ్ల పరిస్థితి గురించి కూడా ప్రజలు వివరించగా, వాటిని త్వరలో శాంక్షన్ చేయించేలా చర్యలు తీసుకుం టానని రూపానంద రెడ్డి పేర్కొన్నారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు గ్రామాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయుకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవాకార్యక్రమాలు



### – స్పష్టం చేసిన జనసేన నాయకులు – వెలుగు ప్రత్యేక పాఠశాలలో వృద్ధులు,దివ్యాంగులకు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు వెలుగు సంస్థలో మంగళవారం డిప్యూటీ ముఖ్యమంత్రి,పిఠాపురం శాసనసభ్యులు, పవర్ స్టార్ పవణ్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ దారం అనిత,డి.కే ఆదికేశవులు మనవరాలు డి.కే చైతన్య ఆదికేశవులు,సీనియర్ జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, దారం హరిప్రసాద్,శంకర,లక్ష్మీపతి చిన్నారులను, వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ వేడుకలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి,కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.చివరగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జన సైనికులకు మొమెంటోను అందజేసి శాలువాతోసత్కరించారు.ఇలామరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి మేలు చేయాలనీ పిలుపునిచ్చారు.ఇంకా మరెన్నో ఉన్నతి పదవులు పవన్ కళ్యాణ్ అధిరోహించాలని మన స్ఫూర్తిగా దేవుణ్ణి కోరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి రహిత,విలువలతో కూడిన రాజకీయాలే పవన్ కళ్యాణ్ లక్ష్మన్నారు.రాష్ట్రాన్ని అవినీతి వైసిపి నుంచి రక్షించడంలో క్రియాశీలకు పాత్ర పోషించారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,సిబ్బంది,చిన్నారులు మరియు వృద్దులు పాల్గొన్నారు.



# సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేయండి

### – ఎమ్మెల్యే జహాకి ఆహ్వాన పత్రికను అందజేసిన యజమానులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన కదిరి రోడ్డులోని శ్రీకృష్ణ కళ్యాణ మండపం ఎదురుగా,జడ్జ్ బంగ్లా ప్రక్కన నిర్మించిన సితార షాపింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకు మంగళవారం మాల్ యజమానులు ఆహ్వాన పత్రికను అందజేశారు .మంగళ వారం మాల్ యాజమానులైన శివకుమార్ శివ జ్యువెలర్స్ అండ్ బ్రదర్స్,నాగ మల్లికార్జున,ఆనంద్ కుమార్,సాయికిరణ్ లు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందించారు.షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ అధునాతన సౌకర్యాలతో అన్నిరకాల దుస్తులు సితార షాపింగ్ మాల్ లో అందుబాటులో ఉంటాయన్నారు.ముఖ్యంగా పిల్లలు, మహిళలు, పురుషులకు సంబంధించిన అన్నిరకాల సరికొత్త డిజైన్లుకలిగినదుస్తులులభిస్తాయన్నారు.ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీనటి,యాంకర్ అనసూయతో పట్టణంలోని రాజకీయ వ్యాపార ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. పట్టణ ప్రజలు ఇదేమాఆహ్వానంగాభావించి సితార షాపింగ్ మాల్ ప్రారంభోత్సవకార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు హెచ్.మం.మం స్కూల్ నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమము గురించి ఐసిటిసి కౌన్సిలర్ సాదక్ మస్తాన్, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ పి సాక్స్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో బాగంగా హెచ్.మం.మం ప్రిన్సిపాల్ ప్రసాద్,ఎల్.డబుల్.ఎస్ రామసుబ్బారెడ్డి సిడిఎస్‌పి.యం.వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

# భక్తాంజనేయ స్వామి వినాయక మండపంవద్ద అన్నదానం

### మండపం నిర్మాణానికి సహకరించిన దాతలకు సత్కారం



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి గ్రామంలోని బ్రాహ్మణ వీధిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో శాశ్వత వినాయక మండపం ఏర్పాటు చేశారు. వినాయకుని నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆ మండప నిర్మాణానికి సహకరించిన దాతలు మంగళవారం, ఉత్సవ కమిటీ సభ్యుల పిలుపుమేరకు వచ్చిన చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, చౌడవరం వెంకట నరసింహారెడ్డి,ని సభ్యులు బ్రాహ్మణ వీధి పెద్దలు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. శాశ్వత మండపానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్కడ జరుగుతున్న భారీ అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వందలాదిమంది ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వినాయక స్వామిని దర్శించుకున్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడికి నివాళులర్పించిన మండల టీడీపీ నాయకులు

**సిద్దవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని మాధవరం 1 గ్రామ పంచాయితీ వెంకటేశ్వరపురం గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ డీలర్ జానపాటి వెంకటరామయ్య స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు వారి పార్థివ దేహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గతంలో వెంకట్రామయ్య గారు పార్టీకి గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేశారని వారు గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరధ రామానాయుడు( దశ), భాకరాపేట నుంచి టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ప్రతినిధి ప్రతాప్ నాయుడు, మరియు గ్రామంలోని నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ నాగూరు వీరభద్రుడు, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి పెగడ హరిప్రసాద్, యువ నాయకుడు మామిళ్ల మురళి, జానపాటి సుబ్బరాయుడు,జానపాటి కిష్టయ్య,మామిడిఓబుల్ రెడ్డి,వెంకటసుబ్బయ్యతదితరులు నివాళులర్పించారు.



# సంక్షేమ పథకాల ప్రదాత వైఎస్ఆర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాల ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 16 వ వర్ధంతి కార్యక్రమాలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాయచోటి పట్టణంలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపం రింగ్ రోడ్డు సర్కిల్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో కలసి శ్రీకాంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే బస్ స్టాండ్ సర్కిల్ లోనూ వైఎస్ఆర్ విగ్రహానికి, పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలువేసిశ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తోపేదలఆరోగ్యానికి భరోసా కల్పించిన ఆపద్బాంధవుడు వైఎస్ఆర్ అని అన్నారు. జలయజ్ఞంతో కరవుసీమలోజలసిరులు కురిపించిన దార్శినికుడని, ఫీజు రీయంబర్స్ మెంట్తో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన మహనీయుడన్నారు. ఉచిత విద్యుత్ తో రైతన్న సాగుకు అండగా నిలిచారన్నారు. మైనారిటీలకు4శాతంరిజర్వేషన్లు, నక్సలిజాన్ని రూపుమాపి, రాష్ట్రంలో శాంతిభద్రతలను గాడిలోపెట్టినమహానేత అని అన్నారు. రాయచోటి పట్టణానికిశాశ్విత త్రాగునీటి సమస్య తీర్చారన్నారు. రాయచోటితో మహా నేతకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. వైఎస్ఆర్ కు భారత రత్న ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది వైఎస్ఆర్ పాలనకు ముందు, తరువాత అనేదిగా ఉందన్నారు.

**భారతదేశం గర్వించదగ్గ నేత వైఎస్ఆర్ : జెడ్పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం**

భారతదేశం గర్వించదగ్గ నేత వైఎస్ఆర్ అని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు .పేదల కోసం వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ ఎల్లవేళలాపోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర రెహమాన్,జెడ్ పి టిసివెంకటేశ్వరరెడ్డి,వైఎస్ఆర్సిపిజిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సిపి పట్టణ కన్వీనర్ నవాజ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి,నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్కౌన్సిలర్లు ఆల్తాఫ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, రౌనక్, గౌస్ ఖాన్,చంద్రశేఖర్, రియాజ్,నియోజక వర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, రియాజుర రెహమాన్, టెలికాం సభ్యుడు అబుజర్, జిఎం డి ఇర్షాద్, జి ఎండి ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,ఖలీల్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రాజగోపాల్రెడ్డి, ట్రేడ్ యూనియన్ అశోక్,నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ విశ్వనాథ నాయుడు,బాబులు, అష్రఫ్,కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,హాజరత్ ఖాదర్ వలీ, నవాజ్ క్రిష్, యూసుఫ్ ఖాన్, వివి ప్రతాప్రెడ్డి,సంబేపల్లె జెసి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, అన్నారెడ్డి, అమరనాథ రెడ్డి,మోటకట్ల జేసిబి ప్రతాప్ రెడ్డి,లయన్ అశోక్ రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి,చెరువుక్రిందపల్లె అమరనాథ రెడ్డి, శాతవాహనసంఘజిల్లా అధ్యక్షుడు నాగేంద్ర,సాధక్, అంజాద్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- ఆరోగ్యశ్రీతో పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించిన ఆపద్బాంధవుడు
- జలయజ్ఞంతో కరవు సీమలో జలసిరులు కురిపించిన దార్శినికుడు
- రాయచోటి తో మహానేతకు విడదీయరాని అనుబంధం
- వైఎస్ఆర్కు భారత రత్న ఇవ్వాలి
- రాయచోటి పట్టణంలో ఘనంగా దివంగత మహానేత వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



# అట్టహాసంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం టమాటో మార్కెట్ యాడ్ వద్ద కూటమి నాయకులు రెడ్డి రాయల్,చలపతి (చల్లా) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కూటమి నాయకులు,కార్యకర్తలకు శ్రేణులకు పంచిపెట్టారు. పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉచిత రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మదనపల్లిలో వాడవాడలో ఘనంగా నిర్వహించిన అభిమానులు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి పార్టీ నేతలకు నిత్యం అందుబాటులో ఉంటూ కష్టకాలంలో తోడు ఉంటున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు. గ్రామీణఅభివృద్ధిశాఖమంత్రిగాసిసిరోడ్లు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తు న్నారనికొనియాడారు. గ్రామాలలోపెద్దఎత్తునఅభిమానులు ఉన్నారన్నారు. డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహించినరెడ్డి రాయల్,చల్లా చలపతి లను అభినందించారు. ఈకార్యక్రమంలో రమేష్,నాగ, శివానంద నాయక్,నరి,అశోక్,మంజు, సల్మాన్ఖాన్,గిరి, శివా జీ, నయాజ్,ఖాదర్బాష్ణేంద్ర,శశి,మధు,శ్రీకాంత్ పెద్ద ఎత్తునకూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

జనసేన పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జన్మదిన వేడుకలు – భారీగా హాజరైన జన సైనికులు



**రాజంపేట, మేజర్న్యూస్:** సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు 2014లో స్థాపించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలను చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. మంగళవారం రాజంపేట పట్టణ కేంద్రంలో మన్నూరు సమీపంలో ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భువనగిరి పల్లి నుండి పార్టీ కార్యాలయం వరకు జన సైనికులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే అతికారి కృష్ణ ఆధ్వర్యంలో జనసైనికులు నడుమ భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సమన్వయకర్తఅతికారికృష్ణ మాట్లాడుతూ అడుగడుగునా సామాన్యుడి పక్షం... అణువణువునా సామాజిక స్పృహ. మాటల్లో పదును. చేతల్లో చేవ. జన సైన్యానికి ధైర్యం. మాటకి కట్టుబడే తత్వం. రాజకీయాల్లో విలువలకు పట్టం. స్పందించే హృదయం. అన్నీ కలిస్తేపవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి అని. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానశిబిరానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ నాయకులు నరసింహ, కొరముట్ల హరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్సార్



**సంబేపల్లి మేజర్న్యూస్ :** పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో కొత్త సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఆశాజ్యోతి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని శెట్టిపల్లి బిడికి సర్పంచ్ వెంకటరమణ నాయక్ మాజీ ఎంపీటీసీ శివయ్య పేర్కొన్నారు. మంగళవారం స్వర్గీయ వైఎస్ఆర్ 16 వర్ధంతిని పురస్కరించుకొని శెట్టిపల్లి కస్పాలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మూట కట్ల, దేవపట్ల, సంబేపల్లి, దుద్యాల, గుట్టపల్లి తదితర గ్రామాలలోని వైయస్సార్ విగ్రహాలకు నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపక్షనేతగారాష్ట్రఅభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. అటువంటి మహానేతమన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకోసంచేసినఅభివృద్ధిసంక్షేమపథకాలనుఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తోన్న నాయకుడు జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** సాయం కోసం ఆర్జించేవారికి లేదనకుండా ఇచ్చే గుణం.. అందుకే కోట్లాది మంది అభిమానగణం ఆయన సొంతం మా అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిశ్రీ పవన్ కళ్యాణ్కిహార్ధిక జన్మదిన శుభాకాంక్షలు. తెలియజేసి కేకులు కట్ చేశారు. ఒంటిమిట్టలో ఒక పండగ వాతావరణం ఏర్పడింది. జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అధికారి కృష్ణ. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్టతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ. ఒంటిమిట్ట తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. ఒంటిమిట్టగ్రామ కమిటీ కన్వీనర్ పత్తి సుబ్బరాయుడు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కత్తి అయ్యవారయ్య. డాక్టర్ కృష్ణ. హరి రాయల్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం బి.కొత్తకోట పట్టణం, జ్యోతి బస్టాండ్ నందు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కటింగ్,భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకు న్నారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే దేశ రాజకీయాలను పవన్ కళ్యాణ్ ప్రభావతం చేశారన్నారు. ఏపీలో కూటమి గెలుపులో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా,అవినీతి నిర్మూలన లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారన్నారు. ఈ వేడుకల్లో చింతల కిరణ్ రాయల్,మండల ప్రధాన కార్యదర్శి బీరంగి పగడాల ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు తిరుమల,మనోహర్ రాయల్,వికటకవి నాగేంద్ర,శేఖర్ రాయల్, ఆవుల శ్రీనివాసులు,గని రాయల్,సూరి, రాజేంద్ర,గౌతమ్, నాగేంద్ర, వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా గణనాధుడి నిమజ్జనోత్సవం



– ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళా బొమ్మరిల్లు కుటుంబం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : పట్టణంలోని నక్కలదిన్నె తాండాలో మహిళా బొమ్మరిల్లు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మేళ,తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి తట్టివారిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా మహిళా బొమ్మరిల్లు కుటుంబం సమన్వయకర్త మంజుల మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను బ్రహ్మాండంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఏడు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు.స్వామివారి కృపాకటాక్షాలతో మహిళలు మరింత అభివృద్ధి పథంలో నడిచి నడవాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత బ్రహ్మాండంగా గణేష్ ఉత్సవాలనునిర్వహిస్తామని స్పష్టం చేశారు లడ్డూల వేలం ద్వారా రూ.50 వేలు ఆదాయం సమకూరినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా భక్తులకు అన్నప్రసాదవితరణగావించారు.ఈకార్యక్రమంలో మహిళలు,యువత,ప్రజలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు

మండల సమస్యలపై వినతి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళవారం ఉదయం మండల టిడిపి నేతలు ప్రజా దర్బారులో మంత్రిని కలిసి, జ్యోతి, ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణ పనులు కొరకై వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు మండల క్లస్టర్ ఇన్చార్జి దారపునేని దశరథ రామానాయుడు (దశ) మంగళవారం మండల కేంద్రమైన సిద్ధవటం లో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో యువగలం పాదయాత్రలో మాచుపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేస్తామని మండల ప్రజలకు ఇచ్చిన హామీని అమలు కొరకై మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఇచ్చిన హామీని కచ్చితంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు పలు మండల సమస్యలను మంత్రికి వివరించినట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు

# వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

– మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి – పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా మహానేత 16వ వర్ధంతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి,మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ప్రతి సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతిని పురస్కరించుకుని తట్టివారిపల్లి వద్ద నిస్సార్ అహమ్మదుతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, నూతన కాలువ అనీషా రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,జలయజ్ఞం,ఫీజు రీంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలు,బడిఈడు పిల్లల నుండి వృద్ధులకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.సంక్షేమ ప్రదాత,అభివృద్ధి విధాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భౌతికంగా మనకు దూరం ఉన్నా,వారి ఆలోచనల ద్వారా అందించిన అభివృద్ధి ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరి చిరునవ్వులో ఎప్పటికి కలకాలం నిలిచి ఉంటారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,ఏపీఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ.కరీముల్లా,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వీ.ఎస్.రెడ్డి,తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైస్ ఛైర్మెన్ జింకా చలపతి కౌన్సిలర్లు, ఈశ్వర్ నాయక్,పాల్ చంద్రశేఖర్,రాజేష్,ప్రసాద్ బాబు,డిష్ రామకృష్ణ రెడ్డి,శీలం రమేష్,ఇర్ఫాన్ ఖాన్,సిద్దల వేమారెడ్డి,అనంత మునిశేఖర్,సర్పంచ్ ఈశ్వరయ్య,ఆంజనేయులు,యూనస్,సాంబశివారెడ్డి,నాగిరెడ్డి,కొత్తపల్లిమహేష్‌బాబు,క్రిస్టియన్ మైనార్టీనాయకులురాజేష్,మయూరిరెడ్డి,చరణ్,కో–ఆప్షన్ శారదారెడ్డి,వినుతాభాయి,మంజుల పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణ కార్యక్రమం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీ.ఎస్.సీ) అనుబంధ శాఖలు,హైదరాబాద్‌లోని ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో 2025 సెప్టెంబర్ 2 3వ తేదీలలో రెండు రోజుల ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమం 2025 సెప్టెంబర్ 2న సంస్థ నిర్వహణ మరియు విద్యావేత్తల సమక్షంలో ప్రారంభించబడింది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యదర్శి మరియు కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి,అధ్యక్షుడు ఎం.నాగమల్లారెడ్డి మరియు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి పాల్గొని ఈ కార్యక్రమానికి మద్దతు మరియు ప్రోత్సాహాన్ని అందించారు.హైదరాబాద్‌లోని ఎడ్యునెట్ ఫౌండేషన్ నుండి రిసోర్స్ పర్సన్లు ఎం.అశ్విని కుమార్ ఇ.నరేంద్ర ప్రసంగించారు మరియు ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ప్రోగ్రామ్ గురించి విలువైన సమాచారం అందించారు.విద్యార్థులను పరిశ్రమ – సంబంధిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో మరియు భవిష్యత్తు కెరీర్ అవకాశాలకు వారిని సిద్ధం చేయడంలో దాని ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.తనప్రసంగంలోడైరెక్టర్‌డాక్టర్ ఎస్. రామలింగా రెడ్డి కంప్యూటర్ సైన్స్ యొక్క అభివృద్ధి చెందుతున్న రంగాలలో జ్ఞానం నైపుణ్యాలను నిరంతరం నవీకరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.విద్యార్థులు అటువంటి పరివర్తన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనమని ప్రోత్సహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు తన ప్రేరణాత్మక ప్రసంగంలో,విద్యార్థులు అలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంలో పాల్గొనాలని నేటి పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఆచరణాత్మక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీన్లు, విభాగాధిపతులు,ఏఐ అండ్ డీఎస్ హెచ్‌ఓడీ డాక్టర్ ఆర్.మహమ్మద్ షఫీ, సీ.ఎస్.ఈ (ఏఐ) హెచ్‌ఓడీ డాక్టర్ ఎం.రోషిణి సీ.ఎస్.ఈ హెచ్‌ఓడీ డాక్టర్ కె.లక్ష్మయ్య,బి.టెక్ ద్వితీయసంవత్సరంసీ.ఎస్.ఈ మరియు అనుబంధ శాఖల అధ్యాపకులు మరియు ఉత్సాహభరితమైన విద్యార్థులు పాల్గొన్నారు.రెండు రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థులు పరిశ్రమ పద్ధతులను తెలుసుకోవడానికి,వారి సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీలు కల్పించింది. మొత్తమ్మీద,ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణా కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ మరియు అనుబంధ సాంకేతికతల రంగంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడానికి ఒక విలువైన వేదికగా పనిచేసింది.



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తంబళ్లపల్లెనియోజకవర్గటీడీపిఇంచార్జ్‌దాసరిపల్లిజయచంద్రరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చుతూ భారీ కేక్ కట్ చేసి పండుగను తలపించే విధంగా పుట్టిన రోజు వేడుకలు జరిపారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదానంచేసి,రక్తశిబిరాలుఏర్పాటుచేశారు.ఈకార్యక్రమంలో సీడ్ మల్లికార్జున నాయుడు,సురేష్,కెవి రమణ,వైజి సూరి,షో రూమ్ సూరి, సుదర్శన్, సుబ్రహ్మణ్యం,ఉత్తన్న, శంకర, దేవేంద్ర,అంజి, రామాంజులు, మహేష్,రాజు, నాగేంద్రకూటమినాయకులు,కార్యకర్తలుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చమర్తి రాజును కలిసిన ప్రముఖ న్యాయవాది వినయ్ కుమార్



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు బార్ అసోసియేషన్ సభ్యులు వంపన వినయ్ కుమార్ మంగళ వారం తెలుగు దేశం పార్టీ రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జి చామర్తి జగన్ మోహన్ రాజు ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇన్చార్జి గా ఎన్నికైన చామర్తి జగన్ మోహన్ రాజు కు శుభాకంక్షలు తెలిపి శాలువా తో సన్మానించారు. అనంతరం నందలూరు ఫస్ట్ క్లాస్ కోర్టు కు నూతన భవనాలను అనుమతులు వచ్చి మూడు సంవత్సరాలు అయిన ఇంత వరకు ముందడుగు పడలేదని, మీ ద్వారా కోర్టు నూతన భవనాలను నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా కార్యాచరణ తీసుకు రావాలని న్యాయ వాది వినయ కోరారు.

# మరుపురాని మహానేతకు వైఎస్ఆర్ 16వ వర్థంతి వేడుకలు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నడిబొడ్డున ఉన్న టోల్గేట్ వద్ద వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరుపురాని మహానేత అయిన వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన వైయస్సార్సీపి ఇన్చార్జి , రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుతో పాటు భారీస్థాయిలో వైసీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జెడ్పీటీసీ పాలింకోట రత్నమ్మ, పర్వతం విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, రమేష్, దొంతిరెడ్డి రాజారెడ్డి కె రమణారెడ్డి,యాదవ సంఘం అధ్యక్షులు కౌరెడ్డి సిద్దయ్య, వెంకట్ రెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య, రామకృష్ణ, హరికృష్ణ రెడ్డి, అనాల చెంగల్రెడ్డి , దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు , ఎంపీటీసీలు మహేష్ రెడ్డి, అనంతరాజుపేటకు చెందిన ఎంపిటీసీ బండారు మల్లికార్జున, ఆంజనేయులు,ముజీబ్, నందా బాల వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు భారీగా తరలివచ్చారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
3 సెప్టెంబర్ 2025

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బ్రెడ్డు,పండ్లు పంపిణీ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌మాజీముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని నగర పంచాయతీ ప్రభుత్వ ఆసుపత్రి (సీ. హెచ్.సి) నందు మంగళవారం వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రటరీ ఎస్.ఎస్.ఫయాజ్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకంతో ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయిందన్నారు.నిరంతరంప్రజలసంక్షేమమేలక్ష్యంగా పనిచేసిన ఆయన పేదప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతా రన్నారు.వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయ సాధన కోసంకృషిచేస్తున్నారనికొనియాడారు.ఈకార్యక్రమంలోవైఎస్ఆర్సీపీ నాయకులుభాస్కర్‌రెడ్డి,సంకుసబ్జి,టి.శీను,కాలేష,పవన్,బొమ్మసానినవీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగా ఉండాలి

– సీఐ కే.గోపాల్ రెడ్డి సూచనలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలు,ర్యాగింగులకు దూరంగాఉండాలనిసీఐ కే.గోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం విద్యార్థి స్కూల్ నందు యాంటీ డ్రగ్స్,సైబర్ క్రైమ్,మైనర్ డ్రైవింగ్ మరియు శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని,వాటికి బానిసైతే భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందన్నారు.అదేవిధంగా ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయాయని,వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఓటీపీల పేరుతో ఖాతాలలో నగదు మాయం చేస్తారన్నారు.మత్తు పదార్థాలు,ర్యాగింగ్ వంటివి మీపరిసరాలలో ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి స్కూల్ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం చేయడం మనసుకు ప్రశాంతంగా ఉంది

**రామాపురం మేజర్‌న్యూస్:** తమ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేయడం మనసుకు సంతోషంగా ఉందని జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయంలో జనసేన నాయకుడు పపిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మంగళవారం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జీవితంలో చివరి అంకంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేయడం మనసుకు ప్రశాంతంగా కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు రామ శ్రీనివాసులు జయరాం నాగభూషణం పవన్ కుమార్ విజయ్ ప్రసాద్ నాయుడు వీరేంద్ర వెంకటేష్ వీర మహిళలు రెడ్డి రాణి టిడిపి నాయకురాలు సునీత పద్మజ ప్రేమాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టోల్ ప్లాజా వద్ద స్థానికులకు మినహాయింపు ఇవ్వండి

తుమ్మనంగుట్ట టోల్ ప్లాజా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని జాతీయ రహదారి42 తుమ్మనంగుట్ట వద్ద ఉన్న టోల్ ప్లాజా సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని టోల్ ప్లాజా సిబ్బందిపై వాగ్వాదానికి దిగిన స్థానిక ప్రజలు దేశంలో ఎక్కడా లేనివిధంగా టోల్ ప్లాజా సిబ్బంది స్థానిక ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక ప్రజలకు టోల్ గేట్ వద్ద మినహాయింపు కల్పించడం లేదని ఆందోళన చేసి నిరసన చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల వారు రోజుకు రెండు లేదా మూడు సార్లు టోల్ గేట్ దాటి వెళ్లాల్సి వస్తుందని ప్రతిసారి అధిక మొత్తం లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికంగా ఉన్న ప్రజలు ఏదైనా ఐడి ప్రూఫ్ చూపించి టోల్ ప్లాజా ను దాటి వెళ్ళ వచ్చునినిబంధనలు ఉన్న నిబంధనలను తుంగలో తొక్కుతున్న టోల్ ప్లాజా సిబ్బంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న టోల్ ప్లాజా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతా మనితెలిపినస్థానికప్రజలు, ములకలచెరువు,బి.కొత్తకోట మండలాలకు సంబంధించిన స్థానిక ప్రజలు అందరూ తుమ్మనం గుట్ట టోల్ ప్లాజా వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని దేశంలో అన్ని చోట్ల స్థానికుల వాహనాలకు మినహాయింపు ఉందనిఇక్కడకూడాఇదే తరహాలో మినహాయింపు ఇవ్వాలనికోరుతున్న స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, విజయ్ కుమార్, పుల్లప్ప,అనిల్, రెడ్డెప్ప,పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– టిడిపి సీనియర్ నాయకులు సుకుమార్ బాబు వెల్లడి – ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు,పండ్లు పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిరుపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకులు,విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు పేర్కొన్నారు. మంగళవారం పుంగనూరులో రేషన్ దుకాణాల వద్ద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,ఉచిత గ్యాస్ సిలిండర్లు,స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు.గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేసిందని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు.ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ రేషన్ డీలర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల కష్టాలను తీర్చిందన్నారు.రేషన్ కార్డుదారులకు గోధుమపిండి, కందిపప్పు, రాగులు అందజేయడం జరుగుతుందన్నారు.సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని,కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపీపై అభిమానం చాటుకున్న వైసిపి యువ నాయకులు

– మిథున్ రెడ్డిపై అద్భుతమైన పాటతో ప్రోమో రూపకల్పన – ఆవిష్కరించిన వైసిపి యువనేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అధికారంలో ఉన్న లేకున్నా పెద్దిరెడ్డి కుటుంబంపై వైసీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానం తగ్గదని మరోసారి రుజువైంది.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా మదనపల్లెకు చెందిన ఖాదర్ వలి (యువ),మురళి అభిలాష్ రెడ్డి (సానే),యస్సానుల్లా, బాబీ, తంబళ్లపల్లి నిరంజన్ రెడ్డి,కదిరి అమానుల్లాలు ఎంపీ మిథున్ రెడ్డిపై అభిమానంతో ఓ అద్భుతమైన పాటను రూపొందించిన ప్రోమో సిద్ధం చేశారు.ఈ ప్రోమోను వైసీపీ యువనేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక కూటమి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఎన్నికుట్రలు పెద్దిరెడ్డి కుటుంబాన్ని ప్రజల నుండి దూరం చేయలేరన్నారు.వైసిపియువనాయకులు రూపొంది ంచిన ప్రోమో అద్భుతంగా ఉందని,మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డితోమిథున్‌రెడ్డికిఉన్న సంబంధాలు ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి కళ్లకు కట్టినట్లు చూపించా లన్నారు. ప్రోమో ఎంతో చక్కగా ఉందని పూర్తి పాట మరింత అద్భుతంగా ఉండబోతుందన్నారు.దీనిని రూపొందించిన వైసీపీ యువ నాయకులను ఆయన ప్రశంసించారు. అనం తరం ప్రోమో రూపొం దించిన వైసీపీ యువ నాయకులు మాట్లాడుతూ మిథున్ రెడ్డి అంటే మాకుఅంతులేనిఅభిమానమని,ఆయనపైన అక్రమ కేసులు బనా యించడం తమను ఎంతో బాధించిందన్నారు. ఆయన ఏమిటో ప్రజలకు తెలియాలనే ఈ ప్రోమో రూపొందించామని,ఆ భగవంతుడు, అల్లా దయ వల్ల ఎంపీ త్వరలోనే అక్రమ కేసుల నుండి బయటపడతారని ధీమా వ్యక్తం చేశారు.

# పేద ప్రజల ఆరాధ్య దేవుడు వైఎస్ఆర్



**నందలూరు మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని వైసిపి మండల కన్వీనర్ గోపి రెడ్డి అన్నారు. మంగళ వారం వైఎస్ రాజశేఖర రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా నందలూరు లోని వైఎస్ఆర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరం అయినా విద్య, వైద్యం, సొంత ఇల్లు వంటి పథకాలు తెచ్చిన గొప్ప నాయకుడు అని కొనియాడాడు. రాష్ట్ర ప్రజల కు సంక్షేమ పథకాల అమలు చేసిన ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలు చేసిన నాయకుడు అని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమన శంకర్ రెడ్డి, గొబ్బిళ్ళ త్రినాథ్, పాటూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనుదీప్, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, ఆకేపాటి జగదీష్ రెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, షావల్లి ,ఖలీం, మహబూబ్ బాషా, గంగిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, భూ రాజశేఖర్ రెడ్డి, నందలూరు వైస్ సర్పంచ్ ఇబ్బు ,బద్రి రెడ్డి, సోమిశెట్టి ప్రభాకర్, నరసింహారెడ్డి, పాటూరు నరసింహారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పొత్తపి చంద్ర, సుబ్రమణ్యం రెడ్డి, ఎలుమలై, నాగసుబ్బయ్య, విజయుడు, కాకిచంద్ర, ముమ్మడిశెట్టి సుధ, పుత్తా శంకర్, ఆనాల మధు, మధురాజు, ఎముక దుర్గయ్య, బ్యాంక్ నారాయణ, మోడపోతుల సుధ, అఖిల్, గోపాల్ రెడ్డి,గంగినాయుడు, శంకర, శివ, మహిళలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టమిది



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో మంగళ వారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి సీఎంగా 30 ఏళ్ల క్రితం చేపట్టిన బాధ్యతలు ఒక మైలురాయి కంటే ఎక్కువ, హైటెక్ సిటీ నుంచి క్వాంటం వరకూ సీఎంగా ఆయనప్రయాణంఒక సజీవ వారసత్వం,బయోటెక్ ఆకాంక్షల నుంచి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థల వరకు పురోగతే ప్రత్యక్ష సాక్ష్యం,సీఎంగా తొలిసారి ప్రమాణం చేసి 3 దశాబ్దాలు పూర్తి చేసుకున్న మన నాయకుడుకి శుభాకాంక్షలు అని అన్నారు.తెలుగు

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

ప్రజల తలరాత లను మార్చిన అద్భుత ఘట్టమిది. తెలుగు జాతి ఖ్యాతిదశదిశలావ్యాప్తికి కారణభూ తమైన మహత్తర సన్నివేశం. నాయకుడంటే ముందుండి నడిపించే వాడని నిరూపించిన సంద ర్భం.ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమే.పాలన అంటే పెత్తనం కాదు.. పోషణ అని చెప్పినదార్శనికుడు.30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్నిఆచరిస్తున్నా.70ఏళ్లుదాటినా.. చంద్ర బాబు ఆలోచనలునిత్య నూత నం అని జయచంద్ర రెడ్డి అన్నారు. ఈ కార్యక్ర మంలోసీడ్ మల్లికార్జున నాయుడు, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, సురేష్, కె.వి.రమణ, నరసింహారెడ్డి, వైజి సూరి, జనార్దన్ రెడ్డి,గంజిమోహన,నాగిరెడ్డి, రామప్ప పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే తప్పకుండా పాటించాలి




**రామాపురం మేజర్‌న్యూస్:** వారంలో ఒకరోజు ప్రతి శుక్రవారం తప్పకుండా డ్రైడే పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారంనెలలో మొదటి మంగళవారం జరిగే ఆషాడే నిర్వహించారు ఈ సమావేశంలో లక్కిరెడ్డి పల్లి సబ్ యూనిట్ అధికారే జయరామయ్య ఆధ్వర్యంలో డ్రైడే గురించి వివరించారు దోమలు వృద్ధి చెందకుండా వారంలో ఒకరోజు శుక్రవారం డ్రై డేపాటించాలని ఆయన సూచించారు ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించేటప్పుడు డంపింగ్ యార్డ్‌లనుఎప్పటికప్పుడువాటినిక్లియర్ చేయించా లన్నారు ఏంఎల్‌హెచ్ బి లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు లార్వాసర్వే సమయంలో ప్రతి ఇంటిని సందర్శించి సిమెంట్ తొట్లు ప్లాస్టిక్ డ్రమ్ములు పాత రోళ్లువాడిపారేసినటెంకాయబొచ్చెలు పాత కూలర్లు ఫ్రిజ్లు తొలగించే శుభ్రం చేయించాలని తెలియ జేశారు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు చికెన్ గునియామలేరియా వ్యాధుల గురించి విస్తారంగా ప్రచారం చేయా లన్నారు ఆ బైట్ మందును పిచికారిచేయించాలనిప్రజలకుఅవగాహన కల్పిం చాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖా నాయక్ హెల్త్ సూపర్వైజర్లు ఉమామహేశ్వరి క్రిస్టఫర్ ఎం.ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సిఎం పుట్టినరోజు వేడుకలు



**నందలూరు మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నందలూరు మండల నాగిరెడ్డిపల్లి పంచాయతీ ఆఫీస్ సర్కిల్ ఆర్, బీ బంగ్లా వద్ద జనసేనా నాయ కులు కేదార్నాథ్ బాబు , ఉమ్మడి కడప జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు గురివిగారి వాసు నందలూరు మండల జన సైనికుల అధ్వర్యంలో అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలు ఏర్పాటుచేశారు.ఈకార్యక్రమంనకు ముఖ్య అతిథి గా బడుగు బలహీన వర్గాల నాయకులు ఎవరికి ఏ జనసైనికుడికి కష్టం వచ్చినా ముందు ఉండే రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ హజరైన్నారు. ఆయన చేతుల మీదగా భారీ కేక్ కటింగ్ మండల పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అలాగేనందలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లుపంపిణీకార్యక్రమంచేసారు.ఈ కార్యక్రమా నికీ నందలూరుముఖ్య నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యెద్దల విజయ సాగర్ ,నాగిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ , నందలూరు సర్పంచ్ రాము , జనసేన నాయకులు కేదారనాథ్ బాబు ,ఉప్పుశెట్టి సుధీర్ ,టీడీపీ నాయకులు వెంకట సుబ్బయ్య ,బీజేపీ నాయకులు జయకుమార్ రెడ్డి, రాజబోయిన మహేష్, ఆవుల రమేష్, గంగాధర్ ,టీడీపీ నాయకులు గంగాధర్ , నీలిపల్లి రెడ్డయ్య జనసేన నాయకులు అరుణ్ పాండే, హెూటల్ శివ,ప్రతాప్,దినేష్, మస్తాన్ రాయల్,నరహరి, ఈశ్వర్, నందు, శేఖర్,మనీష్, బన్నీ, చొట్టు, చిన్ను ఎన్డీయే కూటమి తరపున మండలంలోని నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మం డలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో గల నాగిరెడ్డిపల్లి గ్రామం రెడ్డిస్ కాలనీలో ఏర్పాటు చేసినవినాయక మండపం వద్ద జనాబ్ ఎస్‌టిఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొప్ప అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల నందు కులమతాల కు అతీతంగా అందరూ కలిసి మెలసి జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. జనాబ్ ఎస్.టి.ఖాన్‌చారిటబుల్‌ట్రస్ట్‌ఆధ్వర్యంలో మండల లోనే కాకుండా జిల్లా స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలుచేస్తుండడంహర్షించదగ్గ విషయం అని అన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీపీనిట్రస్టి పఠాన్ కరిమల్లా ఖాన్, సమీవుల్లా ఖాన్‌లను, హాజరైన వైఎస్ఆర్సీపీ నాయకులను శాలువాలతోసన్మానించారు. అనం తరం ప్రత్యేక పూజలునిర్వహించడంజరిగింది.పాల్గొన్న భక్తులకు అతిథులుఅన్నప్రసాదవితరణకార్యక్రమాన్ని అందిం చారు.కార్యక్రమంలోమండలవైఎస్ఆర్సీపీ నాయ కులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# వైయస్సార్ చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటారు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి జనం మెచ్చిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారని వైకాపాము మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,వైకాపా రాష్ట్ర వైఎస్ ఆర్టియుసి ప్రధాన కార్యదర్శి బెల్లం సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ మృతి తెలుగు ప్రజలకు తీరనిలోటు అని తెలియజేశారు. అలాంటి మహెూన్నత వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. వైయస్సార్ మృతి చెంది 16 సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రజల మదిలోని ఉన్నారని గుర్తు చేశారు. ఆయన చేసిన పథకాలు ప్రజలకు చేసిన మేలు చిరస్మనీయంగా మిగిలిపోతుందన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తిని తిరిగి పొందలేమని ఆయన అడుగుజాడల్లో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో రహిమాన్ ఖాన్, మాజీ జడ్పిటిసి హకీమ్ ,మైనార్టీ నాయకులు రహీం భాష, ఎంపీటీసీ జాకీర్ హున్నిసా, మాజీ ఎంపీటీసీ చంద్ర నాయక్, రఫిక్, సర్పంచ్ జయచంద్ర, బద్రి రమేష్, మాజీ కో ఆప్షన్ ఇర్ఫాన్ పఠాన్ తదితరులుపాల్గొన్నారు

# రామాపురం కస్పాలో వినాయకుని విగ్రహంను సందర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం కస్పాలో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు టీడీపీ కార్యకర్తలు ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహమును రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రికి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, మద్య శాలువ కప్పి పూలదండలతో ఘన స్వాగతంపలికారు.ఈకార్యక్రమంలోటిడిపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా చీరలు పండ్లు పంపిణీ



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి నందు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సంద ర్భంగా సుండుపల్లి జనసైనికులు కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం పారిశుద్ధి కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం జనసైనికులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో జగిలి ఓబులేసు, రెడ్డి రాణి, ఒంటేరు రాజా, సలీం, రామా శ్రీనివాసులు, రఫీ,కత్తి రమేష్ , సుబ్బరాజు, రమణ, రవి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** జనసేన నాయకుడు రమేష్ కత్తి, సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి జన్మదిన సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రంలోని శివాలయం నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 40 మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్టు అని ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అలాగే రక్త కొరత లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వగలరని ఆయన తెలిపారు, మరియు ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకి ఆయన అభినందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు హరికృష్ణ అయ్యర్, జనసేన నాయకులు రెడ్డి రాణి, ఓబులేసు, రామ శ్రీనివాస్, సలీం, జయరాం, ధర్మరాజు, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

### ముఖ్యమంత్రి చేతులమీదుగా అనారోగ్య పింఛన్ అందుకున్న సుమిత్రమ్మ భర్తకు ఈ-ఆటో ను అందజేసిన జిల్లా కలెక్టర్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఈనెల 1న రాజంపేట మండలం బోయినపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా అనారోగ్య పింఛన్ అందుకున్న సుమిత్రమ్మ భర్తకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నెరవేర్చారు. సోమవారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేట మండలం పెద్దకారంపల్లి గ్రామ పంచాయితీ ములక్కాయపల్లి లో నివాసముంటున్న సుమిత్రమ్మ ముఖ్యమంత్రి చేతులమీదుగా అనారోగ్య పింఛన్ 15000 రూపాయలను అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి. సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజుతో మాట్లాడినప్పుడు తాను పాత ఆటోను నడుపుకుంటున్నానని తెలుపగా నూతన ఆటోను ఆయనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ 3.45 లక్షలతో కొత్త ఆటోను కొనుగోలు చేసి సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆటోను జిల్లా కలెక్టర్ ద్వారా అందుకున్న సుమిత్రమ్మ భర్త వెంకటేశ్వర రాజు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిను కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు డిఆర్ఓ మధుసూదనరావు రాజంపేట టిడిపి సీనియర్ నాయకురాలు అనసూయమ్మ రాజంపేట మండలం ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం కొనిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి



**రాజంపేట,మేజర్ న్యూస్ :** మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్‌చమర్తిజగన్‌మోహన్ రాజు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తున్న మన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగా లని అంతేకాకుండా ఆ కలియుగ దేవుని ఆశీస్సులుఎల్లప్పుడూఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలి

### ఒంటిమిట్ట కోదండరామ స్వాములవారి గుడి దగ్గర గణనాథుని దర్శించుకున్న రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** మంగళవారం ఒంటిమిట్ట మండలం శ్రీ కోదండరామ స్వాములవారి దేవాలయం దగ్గర ఒంటిమిట్ట ప్రజలు ఏర్పాటుచేసిన విగ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించిన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు . అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రజలకువిఘ్నాలను తొలగించి ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ల తో కలిసి ఆయన పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట వినాయకమండపంకమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులుకార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి

**ఓబులవారిపల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ఓరంపాడు అడ్డరోడ్డు నందుగల వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు... ముఖ్యమంత్రిగా వైయస్సార్ అందించిన సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఇంటికి అందాయని ఆయన ప్రతి గుండెలో చిరస్థాయిగా నిలిచి పోయా దని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లం భరత్ కుమార్ రెడ్డి ఉప ఎంపీపీ గూడూరు గౌరీశంకర్ రాజు సర్పంచ్ జైపాల్ రెడ్డి ఎంపిటిసి దుర్గాప్రసాద్ మాజీ వర్క్ బోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ కో ఆప్షన్ నెంబర్ షేక్ మౌలానా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సి సుదర్శన్ రెడ్డి మారే సుకుమార్ దేశయ ప్రతాప్ సుబ్బరాయుడు గల్లా శ్రీనివాసులు గోపి వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన మైనారిటీ నాయకుడు కలీమ్

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్, వాల్మీకిపురానికి చెందిన మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్ శనివారం రాత్రి పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలోపాల్గొనడానికిపులివెందుల చేరుకున్న జగన్మోహన్ రెడ్డితో కలీమ్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ వైసీపీ శ్రేణులకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కూటమి పాలకుల దురాఘతాలను ప్రజల ముందుం చాల్సిన అవసరం ఉందని,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూకృషిచేయాలనిసూచించారు.వైసీపీ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.అదే సమయంలో,రాబోయే ప్రభుత్వంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డికి మంత్రిపదవిఇవ్వాలని,నియోజకవర్గప్రజల ఆకాంక్షనునెరవేర్చాలని అబ్దుల్ కలీమ్ జగన్‌ను కోరారు.



# ఒంటిమిట్టలో వైయస్సార్‌కి ఘన నివాళి



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఒంటిమిట్ట లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానంపూలమాలవేసిఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్ ఆర్సిపి మండలఅధ్యక్షుడుటక్కోలు శివారెడ్డి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు రాజశేఖర్ రాయల్, వైఎస్ ఆర్సిపి నాయకులు మేకపాటినంద కిషోర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శేషారెడ్డి, ఆకెపాటిశివారెడ్డి,లంక రామిరెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ముమ్మడి వెంకటకృష్ణారెడ్డి,తిప్పనవీరశంకర్‌రెడ్డి,పిడుగువెంకటశేషారెడ్డి, గంగిరెడ్డి, జంగాల శివశంకర్,నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, మాధవరెడ్డి, చామ సుబ్బారెడ్డి,మైనారిటీనాయకులు జాకీర్ హుస్సేన్,సత్తార్,తాజూర్ పాల్గొన్నారు.


# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు, ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ 54వ జన్మదిన శుభసందర్భంగా ఆయన గోత్ర నామాలతో రాజంపేట పట్టణంలోని పురాతనమైన శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలోపురోహితులుతో అర్చన స్వామి వారి ఊంజల్ సేవ రాయలసీమ జోన్ కన్వీనర్ చెంగారి శివ ప్రసాద్ చేపట్టారు. రాజంపేట పట్టణ నాయకులు పలుకూరి రవి శంకర్,కొండయ్యగారి రమణ, బాలాజీ పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో నేడు ఎం.బి.ఏ,ఎం.సి.ఏ తరగతులు ప్రారంభం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎం.బి.ఏ,ఎం.సి.ఏ ఎం.టెక్ మొదటి సంవ త్సరం విద్యార్థులకు తరగతులు నేడు అనగా (బుధవారం) ప్రారంభమవుతాయని యూనివర్సిటీ వైస్ చాన్సుల్లర్ (ఇంచార్జి) డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కొత్తగా చేరిన విద్యార్థులందరూ పేర్కొన్న తేదీన క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.కొత్త బ్యాచ్‌ను స్వాగతించడానికి మరియు విద్యా విధానాలు,క్యాంపస్ జీవితం మరియు సంస్థాగత విలువలతో వారికి పరిచయం చేయడానికి ఓరియంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని,ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు కూడా పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.మిట్స్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలికేందుకు యాజమాన్యం సర్వం సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు.



# రాయచోటిని జిల్లా కేంద్రాన్ని యధాతధంగా కొనసాగించాలి

- ప్రజల ఆకాంక్షను పరిరక్షించాలి - పార్లమెంట్‌కు ఒక జిల్లా కేంద్రాన్ని ఉండాలన్న నియమాన్ని కొనసాగించాలి
- జిల్లా కేంద్రాన్ని యధావిధిగా కొనసాగించాలని మంత్రుల కమిటీకి త్వరలో లేఖ రాస్తున్నా
- రాయచోటి లో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటిని జిల్లా కేంద్రాన్ని యధాతధంగా కొనసాగించాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలన్నది ప్రజల గాఢమైన ఆకాంక్ష.. గతంలో కమిటీల నివేదిక ఆధారంగా , సమగ్ర అధ్యయనంతో నిర్ణయించిన జిల్లా కేంద్రాన్ని ఇప్పుడెలా మార్చుగలనిఆయన ప్రశ్నించారు. జిల్లాలకు సంబంధించి జిల్లాల సరిహద్దులు కానీ, మండలాలు కానీ,గ్రామాలు కానీ మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం మంత్రుల కమిటీని నియమించిందన్నారు. ఆ మంత్రుల కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఆ ప్రాంతాల ప్రజల మనోభావాలను బట్టి నిర్ణయాలను తీసుకుంటామని తెలిపారన్నారు. ఒక సారి ఒక జిల్లాపై నిర్ణయం తీసుకున్న తరువాత అక్కడ కలెక్టర్, ఎస్ పి తదితర జిల్లా కార్యాలయాలు ఏర్పాటై ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వీటినన్నింటినీ తరలింపు చేస్తారని తాను భావించడం లేదన్నారు.కానీ ఈ ప్రాంత వాసిగా, వెనుక బడిన ప్రాంతమైన అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని యధాతధంగా కొనసాగించాలని త్వరలో తాను మంత్రుల కమిటీకి లేఖ రాస్తున్నానన్నారు.మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు , ప్రజాభిప్రాయం ప్రతిబింబించే లా పాలక వర్గం కూడా రాయచోటినిజిల్లా కేంద్రంగా కొనసాగించాలని మున్సిపల్ తీర్మానం కూడా చేయమని కోరామన్నారు.రాయ చోటిని జిల్లా కేంద్రంగా యధాతధం గా కొనసాగించాలని, జిల్లా సరిహద్దులును మార్చవొద్దని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. పుంగనూరును ఇక్కడికి అదనంగా కలపడం సంతోషకరమని, మళ్లీ ఇంకొక జిల్లా ను ఈ ప్రాంతం నుంచి చీల్చి ఇంకొక జిల్లాను చేయాలన్న ఆలోచనలును విరమించుకోవాలని ఆయన కోరారు.తాము ఏ ప్రాంతానికి వ్యతిరేఖం కాదన్నారు. కానీ ఇప్పుడున్న జిల్లాలో మల్లా కొన్ని సగం ప్రాంతాలను విభజిస్తే, ముఖ్యంగా అభివృద్ధి చెందిన ప్రాంతం నుంచి విడిపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని,ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి ప్రశ్నర్థకంగా మారుతుందన్నారు. ఒక పార్లమెంట్ కు ఒక జిల్లా కేంద్రం ఉండాలని నిర్ణయం మేరకు యధాతధంగా ఈ జిల్లాను కొనసాగించాలని, ఈ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను తగ్గించ కూడదని,ఈ జిల్లాను రెండు,మూడు జిల్లాలుగా విభజించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో నంద్యాల జిల్లా కోసం,తిరుపతి జిల్లా కోసం ఎన్నో ఏళ్ళు ఆ ప్రాంతాల ప్రజలు ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. ఈ ప్రాంత వెనుకబాటు తనాన్ని గుర్తించి,ప్రజల మనోభావాలును అప్పటి జగన్ ప్రభుత్వం గుర్తించిందని, తాము, ఈ ప్రాంత నాయకులము కలసి అప్పటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి విన్నవిస్తే అన్ని విషయాలను పరిశీలించిన తరువాత రాయచోటి ని జిల్లా కేంద్రం చేశారన్నారు.ఆ విధంగా వచ్చిన జిల్లా ను యధాతథంగా కొనసాగించా లని ప్రభుత్వ పెద్దలను ఆయన కోరారు. ఇక్కడున్న భౌగోళిక పరిస్థితులును, ఇన్ఫ్రాస్ట్రక్షర్ జిల్లా కేంద్రంలో సజావుగా జరుగుతున్న పాలనపై ప్రభుత్వానికి అన్ని విషయాలను తెలుపుతూ లేఖ రాస్తామన్నారు.

**ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉన్నాం :** ప్రతిపక్షంగా ప్రభుత్వ తప్పులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉన్నామన్నారు. నేక ఆందోళనలును చేపట్టామన్నారు. రైతులు, విద్యార్థుల సమస్యలుపైన పోరాటాలు చేశామన్నారు. ఇటీవలనే దివ్యా0గుల పెన్షన్ల తొలగింపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలును చేపట్టింద న్నారు. ఈ పధ్నాలుగు నెలల పాలనలో ప్రభుత్వం చేసిన అప్పులపైన, గతంలో చేసిన దుష్ప్రచారా లపైన, అనేక విషయాలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డే ప్రభుత్వాన్ని అనేక సార్లు ప్రశ్నిస్తూనే ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో 12 లక్షల కోట్లు అప్పులు చేశారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని చంద్రబాబు దుష్ప్రచారం చేశారని,కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అసెంబ్లీ రికార్డుల లోనూ, కాగ్ నివేదికల ప్రకారం 3 లక్షల 32వేల కోట్ల రూపాయలుకు మించి లేదని స్పష్టం చేశారన్నారు.అయితే కూటమి ప్రభుత్వం వచ్చి పధ్నాలుగు నెలల పాలనా కాలంలోనే రూ 1.98 లక్షల కోట్లను అప్పులు చేసిందన్నారు. ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, సంక్షేమ పథకాలను ప్రజలకు ఇవ్వకుండా ,ఎక్కడా అభివృద్ధి పనులు కనపడడం లేదని,అప్పులు చేసి తెచ్చిన డబ్బులు ఏమయ్యాయని ప్రశ్నిస్తూనే ఉన్నా వారి నుంచి సమాధానం రావడం లేదన్నారు. అసెంబ్లీకి రమ్మని రాజంపేట వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ చేశార న్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారికి సమాధానాలు చెప్పకుండా వారిపైన, పత్రికల ఎడిటర్లపైనాఅక్రమకేసులు పెడుతూ ,పత్రికా కార్యా లయాలపై దాడులు చేయించి, ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయిలో సవాల్ చేయడం ఎందుకని ప్రశ్నించారు. తమ హయాంలో రూ 3.32 లక్షల కోట్లు అప్పులు జరిగాయని, పధ్నాలుగు నెలల మీ పాలనలో రూ1.98 లక్షల కోట్లు అప్పులు చేశారని, రాష్ట్ర ఆదాయం గణనీ యంగా తగ్గిందని, జి ఎస్ టి కొనుగోళ్లు తగ్గుతున్నాయని, సూపర్ సిక్స్ హామీల అమలు చేయకపోవడం ఏంటని మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పష్టంగా ప్రశ్నిస్తున్నారన్నారు. బడుగు, బలహీన, మైనారిటీలకు 50 ఏళ్ళు నిండిన వారికి పెన్షన్లు, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకపోవడమే కాకుండా ,సూపర్ సిక్స్ పథకాలును అన్నీ అమలు చేసామంటూ సంబరాలు చేసుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఏడాది పాటు ఒక్క పథకాన్ని అందివ్వక ప్రజలను మోసగించారన్నారు. వీటినన్నింటికీ సమాధానాలను ప్రజల కు చెప్పకుండా ఇప్పుడు సవాళ్లు చేయడం ఏంటని ప్రశ్నించారు

**అభివృద్ధి పై దృష్టి పెట్టాలి :** గతంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు స్థలాల సేకరణ కూడా పూర్తి చేశామన్నారు. కొత్త కలెక్టరేట్ నిర్మాణం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ఎస్ పి కార్యాలయంపై గతంలో టెండర్ , అప్రూవల్ అయిందని, ఎందుకు ఆలశ్యం చేస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పీజీ కేంద్రానికి వంద ఎకరాలు భూమిని సేకరించామని, రూ 193 కోట్లతో పిజి కేంద్ర ఏర్పాటుకు ఫైనాన్స్‌లో ఎన్నికలకు ముందు అప్రూవల్ అయిందని, కొత్త జెడ్‌పి కార్యాలయ భవనాల నిర్మాణాలును చేపట్టాలని ఆయన కోరారు.యునాని కళాశాల కు 10 ఎకరాల భూములను సేకరించామని, ఆ కళాశాల ఏర్పాటు విషయాన్ని ఒకకొలిక్కి తెచ్చి పెట్టి ఉండడంతో ఇప్పుడు మంజూరు కావడం హర్షనీయమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు స్థలాలను సేకరించి సిద్ధంగా ఉంచామని, వాటిపై ప్రభుత్వం నిర్ణయాలను తీసుకోవాలన్నారు. ప్రతి చెరువుకు నీళ్లు ఇవ్వాలన్న లక్ష్యంతో గండికోట నుంచి ప్రాజెక్ట్ పనులను ప్రారంభిస్తే 48 శాతం పనులు పూర్తయ్యాయని, కాలేటి వాగు పనులు 70 శాతం పూర్త య్యాయని,ఈ పనులను పూర్తి చేస్తే రైతులకు శాస్వితంగా నీటిని అందించ వచ్చునన్నారు. రూ 250 కోట్ల నిధులతో వాటర్ గ్రిడ్ టెండర్ పూర్తయిందని, దాని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్ పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- కొనియాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమం,ప్రగతి కోసం కృషి చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరుపురాని మహానేత అని,ఆంధ్రరాష్ట్రానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్‌కే.బాషా,మైనారిటీ సెల్ మదనపల్లె పట్టణ అధ్యక్షులు ఎస్.మహబూబ్ పీర్ పేర్కొన్నారు.దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో ఎప్పటికి జీవించే ఉంటారని కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండలం మాజీ అధ్యక్షులు జిల్లా మైనారిటీ కార్యదర్శి పి.ముబారక్ ఖాన్,శరత్ కుమార్ రెడ్డి,ఆర్.నాగరాజు,ఖాసిం వలి,సుహేల్,వెంకటరమణ, మహిళ నాయకురాలు ఈశ్వరమ్మ,సౌను తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగలా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

- ప్రజలకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పెద్దమండ్యం బస్టాండులో కన్నులపండులా జరుపుకున్నారు.జనసేన పార్టీ మండల నాయకులు చెన్నూరి ధనాంజనేయ,నాగూరి అష్రఫ్,నాగూర్ వలి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి,బళ్లారి డ్రమ్స్ కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక ముద్ర వేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలోరవి,భాస్కర,వీరాంజీ,బాబీ,కూటమినాయకులు ఫారుక్, పానీపూరిబండిమల్లి,హుసేనా పెద్దఎత్తున జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన వైసిపి నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు: దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా టోల్గేట్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్లశ్రీనివాసులు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, జడ్పిటిసి రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్‌సుబ్బరామరాజు,యాదవ సంఘం అధ్యక్షులు కొరెడ్డి సిద్దయ్య, వెంకట్ రెడ్డి, సర్పంచ్ శివయ్య, రామకృష్ణ, హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీలు మహేష్ రెడ్డి,బండారు మల్లికార్జున, ఆంజనేయులు,ముజీబ్, నందా బాల, మరి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హోరాహోరీగా మేదర సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు

– కోశాధికారిగా మదనపల్లికి చెందిన సాతిరి మల్లికార్జున ఎంపిక



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : రాయచోటిలో మేదర సంఘం అన్నమయ్య జిల్లా ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి.ఇందులో 17 ఓట్ల మెజారిటీతో రాయచోటికి చెందిన గుజపినేని వెంకటేష్ (స్వామి) అధ్యక్షుడిగా విజయం సాధించారు.కోశాధికారిగా మదనపల్లికి చెందిన సాతిరి మల్లికార్జున (విశ్రాంత బీఎస్ఎన్ఎల్,ఉపాధ్యక్షుడిగా గుజపినేని వెంకటరమణ,ప్రచార కార్యదర్శిగా చిన్నవెంకటేశ్వర్లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేదర సంఘం మాజీ అధ్యక్షులు తాలే సుబ్రహ్మణ్యం (సుబ్బు),అధ్యక్షులు సాతిరి వెంకట నారాయణ,సాతిరిరాజాసాతిరినాగరాజు,పోలేపల్లి వెంకటరమణ (ఫారెస్ట్), పోలేపల్లి శంకర,సాదిర్,మురళిపోలేపల్లిమౌలాసాతిరి,గురుమూర్తి,తమ్మినేని శీనా,పిచ్చుక మల్లికార్జున ఎన్నికలు కమిటీ రంగయ్య,పోలేపల్లి భద్రయ్య పాల్గొన్నారు.

## క్రింది వారి పాపాలు...పై వారికి శాపాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** క్రింది వారి పాపాలు పై వారికి శాపాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా క్రింది స్థాయి అధికారులు ఇస్తున్న సమాచారాన్ని నమ్ముకొని ముందుకు పోతున్న ఉన్నత అధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా తమ స్వార్థ ప్రయోజనాలకోసంకొంతమందిఅధికారులు చేస్తున్న అడ్డగోలు వ్యవహారాలతో వీరిని నమ్మి ముందుకు వెళ్తున్న ఉన్నతాధికారులు అనేక ఆరోపణలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి తోడు వివాదాస్పద వ్యవహారాల్లో అయితే క్రింది స్థాయి అధికారులు చేసే తప్పులకు పై స్థాయి అధికారులకు శాపాలుగా మరి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మరి అన్నమయ్య జిల్లాలో ఇలాంటి పరిస్థితి చాలా చోట్ల కనిపిస్తుంది. అయితే జిల్లాలో చాలామంది అధికారులు చేస్తున్న తప్పులకు ఉన్నత అధికారుల మీద విమర్శలు ఎక్కువ కావడంతో ఇకమీదటైనా క్రింది స్థాయి అధికారులు ఉన్నతాధికారులకు మాట రానివ్వకుండా పనిచేస్తారేమో చూడాలి.

# చంద్రబాబు పర్యటన వల్ల ప్రజలకు ఒరిగిందేమీ?

ప్రజాధనం ఖర్చు అధికార దుర్వినియోగం తప్ప



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఒకటో తేదీ రాజంపేటలో ప్రజా వేదిక పేరిట పర్యటనలో భాగంగా సామాజిక పెన్షన్లు పంపిణీ పేరుతో పర్యటించినప్పుడు ప్రజల ఆశలు నిరాశలు అయినాయని ఆయన పర్యటన వల్ల రాజంపేటకు గాని జిల్లాకుగాని ఎటువంటి ప్రయోజనము ఒరిగిందేమీ లేదని అన్నమయ్య జిల్లా కమిటీ సిఐటియు అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్ఓ ప్రకటనలో విమర్శించారు. తనకు తాను పొగడ్తలు తప్ప , ప్రతిపక్షాన్ని విమర్శించడం మాటలు గారడి చేసి పోయారని వారు విమర్శించారు. పెన్షన్లు పంపిణీ కోసం ఇంత దూరం రావాల్సిన అవసరం లేదని ఇది సామాజిక బాధ్యత అని ఈ పని గత ప్రభుత్వం కూడా చేసిందని కొత్తగా ప్రత్యేకత ఏమీ లేదన్నారు.కోట్లు రూపాయల ప్రజాధనం అధికార దుర్వినియోగం పాల్పడ్డారన్నారు. రాజంపేట అభివృద్ధికి ఒక్క రూపాయి ప్రకటించలేదన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ఐదేండ్లయినా ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. బాధితులకు న్యాయం జరగలేదన్నారు. డ్యాం కట్టిన కాడే కడతామని మాటలు గొప్పగా చెప్పార న్నారు. నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. గాలేరు నగిరి కాలువకు ఒక్క రూపాయి ప్రకటించలేదని ఖర్చు చేయలేదని రైతులకు నీళ్లు లేకుండా రాయలసీమను రతనాలసీమగా ఎలా చేస్తాడని ప్రశ్నించారు. మామిడి రైతులకు నాలుగు రూపాయలు సబ్సిడీ ఇచ్చానని గొప్పలు చెప్పారని ఒక్క అకౌంట్ లో అయినా మీరు చెప్పిన డబ్బులు పడ్డాయా అని ప్రశ్నించారు. బొప్పాయి రైతులు గిట్టుబాటు ధర కావాలని కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయలు దళారులు కొనుగోలు చేయకుండా ఐదు రూపాయలకు ధర తగ్గించి రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తే సభలో నిలదీస్తే దీనిపైన కనీస ధర ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ఎన్నికల వాగ్దానం రాజంపేట జిల్లా కేంద్రంపై ఎందుకు స్పష్టత ఇవ్వలేదని ప్రశ్నించారు.మెడికల్ కాలేజ్ పైన ఎందుకు స్పష్టంగా ప్రకటించలేదన్నారు. హైదరాబాదు ఎక్కడో పరిశ్రమలు తెచ్చాను అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మూసివేసిన ఆల్విన్ స్థానంలో ఎందుకు పరిశ్రమ ప్రకటించలేదన్నారు. మూసివేసినపాలపరిశ్రమఎందుకు తెరిపించలేద న్నారు. మంగంపేట బరైటీస్ మిల్లులుకు ముడి సరుకు ఇచ్చి తెరిపిస్తానని ఎందుకు చెప్పలేకపోయా రన్నారు. బోయినపల్లి తాళ్లపాక లో మీటింగ్ పెట్టినా అన్నమయ్య అభివృద్ధి కోసం టూరిజం కోసం నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన చంద్రబాబు అంటూ, అన్నమయ్య కాలిబాట గురించి ఎందుకు ప్రస్తావించలేద న్నారు. ప్రజల నుంచి ఒక అర్జీ కూడా తీసుకోలేదని కంప్యూటర్ లో చేసిన 250 పిటిషన్లు కలెక్టర్ గ్రీవెన్స్‌లో అపరిష్కృతంగా ఉన్నవే అన్నారు. పేదలకు భూములు పంపిణీ గురించి అసైన్మెంట్ గురించి ఏమాత్రం మాట్లాడలేదన్నారు. హౌసింగ్ గృహాల గురించి మాట్లాడలేదన్నారు. బీసీ కార్పొరేషన్ల ప్రస్తావన లేదన్నారు. పి4 నలుగురిని ఆదుకున్నామని చెప్పి చూపించి జిల్లా అంత అభివృద్ధి అయినట్లు మాట్లాడారన్నారు. ప్రజల సమస్యలు తెలుపుకునేందుకు, ప్రతిపక్షాల్ని రాకుండా ఎస్పీకి చెప్పి ముందస్తు అరెస్టులు చేశారని6వందలు మంది పోలీసులు బందోబస్తుకు ఉపయోగించి అధికార దుర్వినియోగానికి పాలు పడ్డారని ప్రజాధనాన్ని లక్షలాది రూపాయలు ఖర్చు చేశారని ట్రాఫిక్ వలన ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. చంద్రబాబు పర్యటన వల్ల రాజంపేటకుగాని జిల్లాకు గాని రైతులకు గాని కార్మికులకుగాని విద్యార్థులకు యువజనలకు, పేద ప్రజలకు గాని, ప్రజా వేదిక ఏమి వరగపెట్టలేదని, వరాల జల్లు కురిపిస్తారని ఆశించి, నిరాశ చెందార న్నారు.ఉపన్యాసాలతోవ్యక్తిగత పొగడ్తలు ప్రతి పక్షంపైవిమర్శలుతప్ప చంద్రబాబు పర్యటన వలన లాభం కన్నా ఎక్కువ నష్టం వాటి ల్లిందని విమర్శించారు. విద్యుత్ బారాలు ప్రైవేటీకరణ ఉద్యోగులు కార్మికులు సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.ప్రభుత్వంవిధానం పట్లప్రభుత్వంపైనతీవ్రవ్యతిరేకత తిరుగుతుంద న్నారు. పోలీసుల అండ ద్వారా పరిపాలిస్తున్నా దన్నారు. హక్కులకోసంప్రజలుఉద్యోగులు కార్మికులు రైతులు విద్యార్థి యువజనలు ఐక్యంగా పోరాటాల ద్వారానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

– విశ్వం కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేకత అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళ వారం మాదకద్రవ్యాల వ్యతిరేకత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికిచాలామందిఇంజనీరింగ్‌విద్యార్థులుహాజరయ్యారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ రాయుడు కేర్ హాస్పిటల్ నుంచి విచ్చేశారు.ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ కాలంలో ఏమీ ఆలోచన చేయకుండా డ్రగ్స్ బారినపడుతున్నారని,ఎంతోమంది ఈ దురలవాటులకు పాల్పడి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వేలకు వేలు డబ్బులు ఖర్చు పెడుతున్నారని,దీనికిగానువిద్యార్థులతల్లిదండ్రులు బాధపడుతున్నార న్నారు. కాబట్టి విద్యార్థులు ఈ డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరడం జరిగింది. అనం తరం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మరియు కేవలం చదువుపైన మాత్రం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకుంటే దానివల్ల కలిగే నష్టాలు గురించి వివరించడం జరిగింది.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ గౌస్ భాషా మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడితే అనారోగ్యం బారిన పడడమే కాకుండా విద్యార్థులు చదువు విలువైన జీవితం నాశనమవుతుందని చపేర్కొన్నారు.డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎల్.తిమ్మయ్య మాట్లాడుతూ ఎన్నో ఉదాహరణలు ఇవ్వడం జరిగింది.తరువాత ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ ఎస్ అర్షద్ అలీ మాట్లాడుతూ దేశానికి యువత చాలా అవసరమని,కావున ఎలాంటి దురల వాట్లకు బానిస కాకూడదని విద్యార్థులకు తెలియజెప్పడం జరిగింది.చివరగా డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప మాట్లాడుతూ దేశంలో పెద్ద సంఖ్యలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఇందుకు కారణమవుతున్న మానసిక సామాజిక అంశాలపై లోతైన చర్చలు విద్యార్థుల సమక్షంలోఇంకాజరగాలనితెలియజేశారు.అదేవిధంగా డ్రగ్స్ నిరోధించడంతో పాటు విద్యార్థులకు మానసిక ఆరోగ్యానికి అవసరమైన తోడ్పాటును విశ్వం గ్రూప్ అధ్యాపకులు ఇస్తున్నారని విద్యార్థుల అభిరుచులను ప్రోత్సహించడం ద్వారానే సమస్యకు అసలైన పరిష్కారం లభిస్తుందని,విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా బాధ్యత వహించాలని తెలియజేశారు.ఈ సదస్సుకు ఇంజనీరింగ్ విద్యార్థులు,విభాగాధిపతులు అన్నివిభాగాల డీన్స్ పాల్గొన్నారు.

